జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com


# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 22-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 489 పేజీలు: 4 వెల : రూ.7




* అమరుల త్యాగం.. మరువలేం
* పోలీసు కుటుంబాలకు అండగా ప్రభుత్వం
* మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* పోలీసులు లేకుండా ప్రగతి లేదు
* కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* పోలీసులకు అండగా ఉంటాం
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
* ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం
* శ్రద్ధాంజలి ఘటించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
* స్మృతి పరేడ్ వద్ద అమర వీరులకు నివాళి

# పోలీసులు.. ప్రజా రక్షకులు



**శ్రీకాకుళం, అక్టోబరు21(వార్త):** పోలీసులు.. ప్రజారక్షకులని, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి శాంతిభద్రతల పరిరక్షణకు వారు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించిన ఆయన అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆర్మ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పరేడ్ కమాండర్ శంకర్ ప్రసాద్ నేతృత్వంలో నిర్వహించిన స్మృతి పరేడ్ వద్ద అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమరుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల, ధన, మాన ప్రాణాలను కాపాడటంలో పోలీసులు చూపుతున్న చొరవ, గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకుని జిల్లాలో గొప్పగా పనిచేస్తున్న పోలీసులను ఆయన అభినందించారు. మహిళలపై అఘాయిత్యాలు, అపహరణలు, రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా సైబర్ క్రైంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, టెక్నాలజీ సాయంతో నిఘా వేస్తూ, నేరస్తులను పట్టుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తం సీసీటీవీలు పెట్టే ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, అలాగే పోలీసు రిక్రూట్‌మెంట్ తరచూ జరగాల్సి ఉందన్నారు. ఇటీవల పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన ఆరు వేలమందికి త్వరలోనే నియామక పత్రాలను అందజేయునున్నట్లు వెల్లడించారు.

**పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం: ఎస్పీ**

ఎస్పీ కె. వి. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడఖ్‌లో చైనా దళాలతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులర్పిస్తూనే, ప్రతి ఏటా ఈ రోజును పోలీస్ అమరవీరుల దినోత్సవంగా నిర్వహిస్తుంటామన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది, రాష్ట్రంలో ఇద్దరు పోలీసులు డ్యూటీలో అమరులయ్యారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, శ్రీకాకుళం జిల్లాలో ప్రాణత్యాగం చేసిన 5 గురు పోలీసులు (ఎస్. బంగారు నాయుడు, ఏ. పాపారావు, ఎం. నరేంద్రదాస్, ఎం. వెంకటరమణ, పి. కృష్ణమూర్తి) సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. పోలీసులు కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ ఏడాది ఆరు కారుణ్య నియామకాలు ఇచ్చామని, ఆరోగ్య భద్ర, కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా సహాయం అందిస్తున్నామని తెలిపారు. పోలీసులందరూ ప్రజల్లో గౌరవం, అభిమానం పొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. ఈనెల 31 వరకూ సంస్మరణ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ రూపొందించిన అమర వీరుల గ్రంథంలో దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన 191 అమర వీరుల పేర్లను పుస్తకాన్ని వ్యవసాయశాఖా మాత్యులు ఎస్పీకి అందజేశారు. అదనపు ఎస్పీ కె.వి.రమణ పుస్తకంలో పేర్లు చదివి వినిపించారు. అనంతరం ఓపెన్ హౌస్‌ను ప్రారంభించిన అతిథులు జిల్లా పోలీసుల ఆయుధ సంపత్తిని తిలకించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసన సభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఎన్.ఈశ్వర రావులతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, అదనపు ఎస్పీ కె.వి. రమణ, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, శేషాద్రి, ఆర్డీవో సాయి ప్రత్యూష అమర వీరుల కుటుంబ సభ్యులు, సీఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులు లేకుండా ప్రగతి లేదు:కలెక్టర్



కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ పోలీసులు లేకుండా ప్రగతి లేదని, దేశ చరిత్రలో పోలీసు సంస్మరణ దినం విశిష్టమైనదని పేర్కొన్నారు. పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అంటూ గంజాయి, మహిళల భద్రత అంశాలపై దృష్టి సారించాలని చెప్పారు. త్వరలోనే కారుణ్య నియామకాలపై దృష్టి సారిస్తామని వెల్లడించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బెల్లుపడా కాలనీలో అగ్నిప్రమాదం

**ఇచ్ఛాపురం,అక్టోబరు21(వార్త):** మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు బెల్లు పడా కాలనీలో అగ్నిప్రమాదం సంభవించింది. చెట్టి ప్రసాద్ చెట్టి అనిల్‌లు ఉంటున్న ఇంట్లో పై అంతస్థులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగింది. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు సామగ్రి ఫర్నీచర్ దగ్ధం అయ్యింది. ఫైర్ సిబ్బంది స్థానికులు మంటలు అదుపు చేశారు.సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం సంభవించి నట్లు ఫైర్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ చెప్పారు. బాధితులకు న్యాయం చేసి నష్టపరిహారం అందివ్వాలని కౌన్సిలర్ ప్రదీప్ కుమార్, తెలుగుదేశం నాయకుడు రంగాల శ్రీనివాస్ రెడ్డి లు కోరారు.



# ఆంపురం ఘాటీ రోడ్డుపై..

# నీలి నీడలు!




* రూ.23 కోట్ల డబల్ రోడ్డు ప్రాజెక్టుపై రాష్ట్రం మీనమేషాలు * కేంద్రం ఓకే చెప్పినా... స్పందన లేని రాష్ట్ర ప్రభుత్వం * అద్వాన్నపు రోడ్డుకు మళ్లీ ఆర్‌అండ్‌బి తాజా ప్రతిపాదనలు

**సోంపేట, అక్టోబరు 21 (వార్త):** మారుమూల గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం నుంచి ఒక కోటి రూపాయల నిధులు అభివృద్ధికి మంజూరయ్యాయి అంటే అది ఎంతో గొప్ప విషయం... అలాంటిది ఏకంగా 23 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం వెచ్చించేందుకు నిధులు మంజూరు చేయడం ఆ ప్రాంతానికి ఒక వరంగా చెప్పవచ్చు. ఈ వరాన్ని ప్రసాదించిన దేవుడు సంగతి అలా ఉంచితే దాని నిర్మాణ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన రాష్ట్ర ప్రభుత్వ పూజారి మాత్రం కరుణించకపోవడం ఇక్కడ ప్రజల దురదృష్టంగా పేర్కొనవచ్చు.

సరిగ్గా ఏడాది క్రితం ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జిల్లా ఎంపీ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో కంచిలి మండలం జాతీయ రహదారికి అనుకొని అంపూరం నుంచి ఒడిస్సా సమీపంలో గల ఘాటి వరకు 13 కిలోమీటర్ల పొడవైన రహదారిని 24 అడుగుల



వెడల్పైన డబల్ రోడ్డు గా తీర్చిదిద్దేందుకు కేంద్రం 23 కోట్ల రూపాయలను మంజూరు చేసిన విషయం తెలిసిందే. సెంట్రల్ రోడ్డు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధుల నుంచి కేంద్ర రహదారులు అభివృద్ధి శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ద్వారా ఈ నిధులు మంజూరు కావడంతో ఈ ప్రాంతంలో ప్రజలు ఎంతగానో సంబరపడ్డారు. ఒడిస్సా రాష్ట్రానికి అనుసంధానమైన ఈ ఆంధ్ర రహదారిని మరింతగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రజాప్రతినిధులు ఎంతగానో కృషి చేసినప్పటికీ ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించకుండా మీనమేషాలు లెక్కిస్తోంది. కేంద్రం 80 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20శాతం భాగస్వామ్య పద్ధతిలో చేపట్టాల్సిన ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్‌అండ్‌బి శాఖ అధికారులకు అంచనాలకు సంబంధించి ఇంకా ఎటువంటి ఆదేశాలు లేకపోవడం అందరిని ఆలోచింపజేస్తుంది. ఇప్పటికే ఏడాదికాలం గడవడం ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రోడ్డు పరిస్థితి మరింత అద్వాన్నంగా తయారవడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కూటమి నాయకులు ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడెప్పుడు జరుగుతుందా అంటూ ఎంతగానో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇటువంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం అనేక గ్రామాలతో కూడిన ఈ రహదారిని త్వరగా పునర్నిర్మానం చేయాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే అశోక్ సూచనల మేరకు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచైనా నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని కోరడంతో ఆ మేరకు సోంపేట ఆర్ అండ్ బి అధికారులు అంపూరం నుంచి ఘాటి వరకు సాధారణ రోడ్డు యధావిధిగా నిర్మాణానికి ఒక కోటి 80 లక్షల రూపాయలతో తాజాగా ప్రతిపాదనలు పంపించడం గమనార్హం.

దీంతో ముందుగా అనుకున్న డబల్ రోడ్డు ప్రాజెక్టు పడకేసినట్లు పలువురు అనుమానిస్తున్నారు. సి ఆర్ ఐ ఎఫ్ స్కీం కింద రాష్ట్రానికి ఇటువంటి రహదారులను కేంద్ర ప్రభుత్వం పెద్దగా మంజూరు చేయడం వాటికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ వాటా ధనాన్ని ముందుగా కేంద్రానికి చెల్లించాల్సి రావడం పెద్ద సమస్యగా మారినట్లు తెలుస్తోంది. ఇప్పటికే నిధుల కొరతతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి తలంపు ఉన్నప్పటికీ నిధులు విషయంలో ముందుకు వెళ్లలేని పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది. ఈ నేపథ్యంలోనే హంపురం ఘాటి రోడ్డు ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టుగా మారింది.

### గోతులమయమైన రోడ్డు..

అంపురం ఘాటి రోడ్డు అత్యంత దయనీయంగా మారింది. వాహనాల రాకపోకలకు ఏమాత్రం అనుకూలించని పరిస్థితి నెలకొంది. ఏళ్ల తరబడి ఒడిస్సా వైపు నుంచి కంచిలి జాతీయ రహదారికి ప్రతిరోజు రాత్రి గ్రానైట్ లారీలు ఇదే రహదారి గుండా రాకపోకలు సాగించడంతో ఈ రోడ్డు దుస్థితి భారీ గోతులమయమైందని ఈ ప్రాంతీయులు పేర్కొంటున్నారు. అన్ని వైపుల నుంచి విమర్శలు వస్తుండడంతో మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు అంపురం ఘాటి రోడ్డును అత్యవసరంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఆర్ అండ్ బి శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ విక్రమ్ తో కలిసి పరిశీలించి కాంట్రాక్టర్ తో మంగళవారం నుంచి మరమ్మతుల పనులు ప్రారంభించారు. ఏది ఏమైనా డబల్ రోడ్డు ప్రాజెక్టు సాధనకు ఉత్సాహంగా కృషి చేసిన నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పనులు వేగవంతం చేయించడంలో మరింత చొరవ చూపాలని కంచిలి మండల ప్రజలు కోరుతున్నారు.



# కొత్త ప్రాజెక్టులు వస్తేనే.. పలాస అభివృద్ధి

* అడ్డుకుంటే నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడుతుంది * జీడికి బ్రాండ్ వచ్చేలా పనిచేస్తున్నాం * పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష * మన పిక్క మన పరిశ్రమలపై అవగాహన సదస్సు

**పలాస, అక్టోబరు21(వార్త):** కొత్త ప్రాజెక్ట్‌లు వచ్చినప్పుడే పలాస అభివృద్ధి చెందుతుందని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరిస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకుసాగుతుందని వలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో జీడిరైతులు, వ్యాపారులు, ఉద్యాన, బ్యాంకు అధికారులతో జీడి ఉత్పత్తి, విక్రయాలపై నిర్వహించిన 'మన పిక్క – మన పరిశ్రమ'లపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. జీడిపంట సాగులో శాస్త్రీయ పద్ధతులు రావాలన్నారు. మనదేశంలో 35 శాతం జీడి పంట పండించడం వల్లే ఇతర దేశాల నుంచి పదివేల కోట్ల రూపాయలు విలువలనై జీడిపిక్కలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇతర దేశాల్లో వంగడాలతో అధిక దిగుబడులు సాధిస్తున్నారని, అటువంటి వంగడాలు మనం వేసుకుంటే ఉత్పత్తి సాధించగలమన్నారు. పిక్కల ధర పెరగాలి అని రైతులు అనుకోవడంతో తప్పులేదని




అయితే ఆ విధమైన నాణ్యత గల పిక్కలు అందించగలగాలన్నారు. పరిశ్రమలు రావాలంటే వ్యాపారులకు సౌకర్యాలు కల్పించాలని, మేము స్థలాలు ఇవ్వం, ర్యాలీలు, ధర్నాలు చేస్తామంటే ఏ పరిశ్రమ కూడా రాదన్నారు. పరిశ్రమల ద్వారా ఈ ప్రాంత ప్రజల తలరాతలు మారనున్నాయన్నారు. టిడిపి సమన్వయకర్త వెంకన్నచౌదరి మాట్లాడుతూ రైతులు నుంచి వినియోగదారుల వరకు అందరూ లబ్ధి పొందాలనే ఈ చర్చ నిర్వహించడం జరిగిందన్నారు. అధికంగా జీడిపంట సాగు అవుతున్న మహారాష్ట్రకు 50 మంది రైతులకు క్షేత్రపరిశీలనకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, మల్లా రామేశ్వరరావు, దోకి నాగేశ్వరరావు, శాసనపురి మురళి మాట్లాడుతూ మన దేశంలో మహారాష్ట్రలో మాత్రమే 24 శాతం వంట ఉత్పత్తి అవుతుందని, ఇతర ప్రాంతాలలో పది శాతం మాత్రమే వంట సాగవుతుందన్నారు. ఇక్కడ పిక్కలు ఉత్పత్తి, నాణ్యత లేకపోవడం వల్లే కోట్లాది రూపాయల పిక్కలు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు బి. కళ్యాణ చక్రవర్తి, దాసరి తాతారావు, లండ రుద్రయ్య, తెప్పల అజయుకుమార్ మాట్లాడుతూ ఉ ద్యానవన అధికారులు రైతులకు తగు సూచనలు ఇవ్వడం లేదని, అసలు వాణిజ్య వంటగా జీడికి గుర్తింపు లేకపోవడం వల్లే మద్దతు ధర రావడం లేదన్నారు. ఉద్యానవనశాఖ ఎడి చంద్రశేఖరరావు మాట్లాడుతూ విస్తీర్ణం పెంచి జీడి సాగు పెంచుకోవాలని దీని కోసం సెంట్రర్ ఆఫ్ ఎక్సటెన్సల్ విదానం తీసుకురావడం జరుగుతుందన్నారు. ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ మాట్లాడుతూ తమ వద్దకు వచ్చిన వ్యాపారులకు వరిశ్రమలు ఏర్పాటుకు 48 గంటలలోనే రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పిసిఎంఎ కార్యదర్శి, కోశాధికారి టి.రవిశంకరుప్తా, మల్లా సంతోష్, లొడగల కామేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్, కుత్తుమ లక్ష్మణకుమార్, లేబర్ యూనియన్ నాయకులు అంబటి క్రిష్ణమూర్తి, వ్యాపారులు, రైతులు, కార్మికులు, టిడిపి నాయకుల పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మందసలో నేడు మాజీ మంత్రి శివాజీ పర్యటన

**మందస, అక్టోబరు 21(వార్త):** మాజీ మంత్రి గౌతు శివాజీ ఈ నెల 22న మందస మండలంలో పర్యటించనున్నారని తెలుగుదేశం పార్టీ మండలం నాయకులు తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు బేతాలపురం పంచాయతీ రట్టి, మధ్యాహ్నం 3గంటలకు మూలిపాడు పంచాయతీ గోపాలపురం, సాయంత్రం 4గంటలకు భోగాపురం పంచాయతీ కె.జగన్నాథపురం, సాయంత్రం 5గంటలకు మందస టౌన్ లలో పర్యటిస్తారని, ఆయా కుటుంబాలను పరామర్శించనున్నారన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు గమనించగలరని వారు కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పలాస, అక్టోబరు 21(వార్త):** విద్యుత్ సరఫరాకు బుధవారం అంతరాయం ఏర్పడుతుందని పలాస డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా ఉదయం 11 నుంచి మధ్యహ్నం 2 వరకు అనంతపురం సబ్ స్టేషన్ పరిధిలోని కిడ్నీ హాస్పిటల్ , శ్రీనివాసనగర్, పాత జాతీయ రోడ్డు, ఎంపీడీవో కార్యాలయం ఏరియ,ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ఏరియా, ఇంగిలిగం, ఇండస్ట్రియల్ ఏరియా, రోటరీ నగర్ తదితర ఏరియాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

# రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

**-మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**కోటబొమ్మాళి, అక్టోబరు 21(వార్త):** పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం పార్టీ కల్పి స్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవల కోటబొమ్మాళి, నందిగాం మండలాల పరిధిలో మూడు పీఏసీఎస్‌లకు ఛైర్మన్లు, సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాల యంలో చైర్మన్లు, సభ్యులు మంత్రి వర్యులకు మర్యాద పూర్వకంగా కలిసారు. చైర్మన్లుగా, సభ్యులుగా నియా మకానికి కృషిచేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. రైతుల ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సకాలంలో రుణాలు, సకాలంలో విత్తనాలు అందేలా కృషి చేయాలని సూచించారు.రైతుల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు రైతుకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి చైర్మన్లు, సభ్యులను అభినందించారు. అంతకు ముందు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏపీసీఎస్ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, సభ్యులు సాసుమంతు ఆనంద్, సకలాభక్తుల రాంకుమార్‌ను మండల టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూజారి శైలజ, కింజరాపు హరివరప్రసాద్, తర్ర రామకృష్ణ, నాళ్ళ ఆదినారాయణ (చిన్ని), చల్ల



సింహాచలం (సవిల్ కాంట్రాక్టర్), చింతల సింహాచలం , కర్రి అప్పా రావు, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, బాడాన రమణమ్మ, ఆర్డీవో కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక శాఖ కృషితో తప్పిన పెను ప్రమాదం



**సోంపేట, అక్టోబరు 21(వార్త):** సోంపేట పట్టణంలో దీపావళి ఆనంద ఉత్సాహ వేళ ఓ వీధిలో నిరుత్సాహం నింపింది. ఆకతాయి కుర్రాళ్ళు బాణాసంచా కాల్చుతూ ఓ పెంకుటిల్లు పై పడడంతో ఆ నిప్పులు ఇంటి లోపలికి చొరబడి ఇంటిలో ఉన్న సామాగ్రి అంతా బూడిదయింది. పట్టణంలో ఉన్న అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది సకాలంలో స్పందించి చొరవ చూపడంతో వీధిలో పెద్ద ప్రమాదమే తప్పింది. వివరాల్లోకి వెళితే చలపతి గోర్జి వీధిలో మహాలక్ష్మి నర్సింగ్ హోమ్ పక్కనే ఓ వ్యక్తి పెంకుటిల్లును అద్దెకు తీసుకొని చెప్పులు చీపుర్లు ఇతరత్రా గృహ అవసరాలకు సంబంధించిన వస్తువులు మెయిన్ రోడ్డుపై ప్రతిరోజూ అమ్మగా సాయంత్రానికి మిగిలిన ఆ వస్తు సామాగ్రి తీసుకువచ్చి పెంకుటిల్లులో నిల్వ చేసేవాడు. దీపావళి సందర్భంగా టపాస్ కాయలు పేల్చే క్రమంలో తారాజువ్వలు పైకి వెళ్లి పెంకుటీలు పై ఉన్న గ్రిల్ లో పడి వాటి ద్వారా లోపల ఉన్న చీపురులకు నిప్పంటుకొని క్రమేణ పెద్దగా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ సూర్యారావు సిబ్బందితో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. డైరీ సాహసాలతో లోపల సామాగ్రిని బయటకు తీసి వాటరింగ్ చేయడంతో మంటలు గ్రామీణ తగ్గుముఖం పట్టాయి. లేదంటే వీధిలో ఇంకా పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని అందరూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో సుమారు లక్షా నలభై వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బందిని అందరూ అభినందించారు.

# యానాంలో ఘనంగా అఖిల భారత యాదవ మహాసభ

**ఇచ్ఛాపురం, అక్టోబరు 21(వార్త):** ఆంధ్రప్రదేశ్-పాండిచ్చేరి రెండు రాష్ట్రాల అఖిల భారతీయ యాదవ మహా సభకార్యక్రమం యానాం లో జరిగింది. ముఖ్య అతిధిలుగా పాల్గొన్న జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళ రావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యానాం రాష్ట్ర అధ్యక్షులు మట్ట సురేష్ యాదవ్ అధ్యక్షతన రాష్ట్ర జిల్లాల నూతన కమిటీలు నియామకం మరియు యాదవ సామాజివర్గం ఉన్నతికి కార్యాచరణ చేస్తూ 12 డిమాండ్లను సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది. అంతకు ముందు రాష్ట్ర అధ్యక్షులుగా లాకా వెంగళరావును సంఘం ఎకగ్రీవంగా ఎన్నుకుంది, యాదవుల నూతన నియామకాలలో ,జాతీయ ప్రధాన యువజన కార్యదర్శి గా కొర్రయి వాసు యాదవ్, శ్రీకాకుళం జిల్లా యాదవ సంఘము అధ్యక్షులు గా ఎమ్మెల్సీ నర్తు రామారావు యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులుగా నర్తు ప్రేమకుమార్ యాదవ్,రాష్ట్ర కార్యదర్సులుగా సాలిన లక్ష్మణమూర్తి



యాదవ్,పాలిన ప్రసాద్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బద్రి సీతమ్మ యాదవ్, జిల్లా ఉద్యోగుల సంఘము అధ్యక్షులుగా మామిడి శ్రీనివాసరావు యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులుగా రాపక చిన్నారావు యాదవ్,ప్రధాన కార్యదర్శులు గా వంజరాపు కసవయ్య యాదవ్, గజ్జి షణ్ముఖరావు యాదవ్,టెక్కలి నియోజకవర్గ అధ్యక్షులుగా చిన్ని జోగారావు యాదవ్ ఇచ్ఛాపురం నియోజకవర్గ అధ్యక్షులుగా మద్దు వెంకటరావు యాదవ్ ,వర్కింగ్ కార్యదర్శిగా లింగమూర్తి యాదవ్, అధికార ప్రతినిధిగా మామిడి మాధవరావు యాదవ్, జిల్లా కార్యదర్శిలుగా ధర్మాన వెంకటరమణ యాదవ్, తలగాన శంకరరావు యాదవ్ తదితరులను నియమించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**నరసన్నపేట, అక్టోబరు 21(వార్త):** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో కొత్తపోలవలస గ్రామంలో జరిగిన రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమంలో యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సంతకాల సేకరణలో పాల్గొనడం ప్రజాస్వరం బలాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రజలే తిప్పికొడతారని స్పష్టం చేశారు. డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, పార్టీలో కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తూ రాబోయే రోజుల్లో కార్యకర్తల పాలన ఆధారిత ప్రభుత్వం నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. గ్రామ కమిటీలు త్వరగా పూర్తి చేసి కేంద్ర కార్యాలయానికి పంపాలని సూచించారు. అలాగే కార్యకర్తలపై ఎలాంటి అన్యాయం జరిగినా, ఆ వివరాలను డిజిటల్ బుక్లో నమోదు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, మండల అధ్యక్షుడు లుకలాపు రవి, రాష్ట్ర పొందర కూరకుల విభాగ అధ్యక్షుడు రాజపు అప్పన్న, రైతు విభాగ నాయకుడు కనపల శేఖర్ రావు, పార్టీ యూత్ నేతలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రేషన్ వినియోగదారులతో విధేయత పాటించాలి

**ఇచ్ఛాపురం, అక్టోబరు21(వార్త):** రేషన్ వినియోగదారుల పట్ల విధేయత పాటించాలని తహశీల్దార్ వెంకట రావు కోరారు. ఇచ్ఛాపురం మండల డీలర్ లు తో తహసిల్దార్ ఆఫీస్‌లో మీటింగ్ నిర్వహించారు. కార్డుదారులు మరియు కస్టమర్స్ పట్ల రిసీవింగ్ బాగోలేదని ఉన్నతాధికారులకు కంప్లైంట్స్ చేశారు. ఈ నేపథ్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే 26 నుండి 30 వరకు వికలాంగులు వృద్ధులకి రేషన్ డోర్ డెలివరీ చేయాలని సిఎస్ డిటి సంతోష్ చెప్పారు. అలాగే సాంకేతిక సమస్య ఉంటే డి టి దృష్టి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మండలం డీలర్ అసోసియేషన్ పాల్గొంది.

## స్టేట్ బ్యాంక్‌లో మెడికల్ క్యాంప్




**ఇచ్ఛాపురం, అక్టోబరు21(వార్త):** ఇచ్ఛాపురం వి కే పేట స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్ సౌజన్యం తో ఎస్ బి ఐ జనరల్ పర్యవేక్షణ లో ఖాతాదారులకు ఫించన్ దారుల కు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ లు అశోక్ ,రమ్య లు పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ నాగరాజు, సి ఎస్ ఎం వెంకట గిరిబాబు, బి డిఎం సతీష్,కోఆర్డినేటర్ లు చంద్రశేఖర్, చిరంజీవి, సిబ్బంది నీలవేణి, హైమావతి ప్రశాంతి లు పాల్గొన్నారు.

## నేడు ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం

**ఇచ్ఛాపురం, అక్టోబరు 21(వార్త):** స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలు బుధవారం వేలం వేస్తున్నట్లు సి ఐ పి డి ప్రసాద్ చెప్పారు. రెండు కార్లు ,బైక్ లు వేలం వేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని కోరారు.

## సోంపేట కళాశాలను పరిశీలించిన డీవీఈవో



**సోంపేట, అక్టోబరు21(వార్త):** జిల్లా వృత్తి విద్య అధికారి ఆర్.సురేష్‌కుమార్ సోంపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం పరిశీలించి పలు అంశాలపై తనిఖీ నిర్వహించారు. కళాశాలలో రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల నోటి పుస్తకాలను పరిశీలించారు. రానున్న పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అలాగే 36 రోజుల స్టడీ ప్రోగ్రాం పై లెక్చరర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ మోహన్ రావు సీనియర్ లెక్చరర్ వెంకట్రావు, ఏజీఎంఓ రజిని కుమారి పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్‌లో బీమా పరిహారం పంపిణీ

**ఇచ్ఛాపురం, అక్టోబరు21(వార్త):** వీకే పేట స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్‌లో రూ.10 లక్షల ఇన్సూరెన్స్ పరిహారం పంపిణీ చేశారు. మండపల్లికి చెందిన ఇసురు రాఘవ రెడ్డి కుమారుడు ఇసురు ఉదయ్ స్టేట్‌బ్యాంక్‌లో ఖాతా దారుడు ఎస్‌బీఐ జనరల్ పథకం కింద రూ.500 యాక్సిడెంట్ పాలసీ ప్రీమియం చెల్లించాడు. ఈ ఏడాది ఫిబ్రవరి 4న హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నామినీ తమ్ముడు ఇసురు చందుకు రూ.10 లక్షల బీమా పరిహారం ఎస్బీఐ జనరల్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు, డిప్యూటీ మేనేజర్ నాగరాజు, ఎస్‌బీఐ జనరల్ సీఎస్ఎం.వెంకటగిరిబాబు, బీడీఎం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఇంకో రూ.6లక్షలు ఇస్తే..!



**జలుమూరు, అక్టోబరు 21(వార్త):** టెక్కలిపాడు సచివాలయం వద్ద ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు రూ.17.5 లక్షలు కేటాయించారు. ఇప్పటివరకు రూ.11.5 లక్షలు ఖర్చు చేశారు. ఎన్నికలు రావడంతో పనులు నిలిపేశారు. ఆ తర్వాత దీని గురించి ఎవరూ పట్టించుకోలేదు. మరో రూ.6లక్షలు వెచ్చిస్తే ఆరోగ్య కేంద్రం పేదలకు అందుబాటులోకి వస్తుంది.



## వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**ఇచ్ఛాపురం, అక్టోబరు21(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ బెల్లుపడ, లొద్దపుట్టి గ్రామాలలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో పీఎం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం క్రింద రైతులకు "వరిలో అధిక దిగుబడుల కోసం మేలైన యాజమాన్య పద్ధతులు" గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పలు అంశాలపై సమగ్ర వివరణ అందించారు. విత్తన శుద్ధి, సరైన రకాల ఎంపిక, దమ్ము దశలో భాస్వరం ఎరువు వాడకంకలుపు నియంత్రణ పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, చిరుపొట్ట దశలో పోటాష్ వినియోగంసస్య రక్షణ చర్యలు మరియు నివారణా సూచనలు, పెసర, మినుములు, నువ్వు పంటల్లో అధిక దిగుబడులు సాధించేందుకు అవసరమైన సూచనలు కూడా రైతులకు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడీ వెంకటరావు, ఆమ దాలవలస శాస్త్రవేత్త డా.కిరణ్, వ్యవసాయ అధికారి అజయ్ , గ్రామ వ్యవసాయ సహాయక సంచాలకులు సోనియా, మల్లేశు పాల్గొన్నారు.

## వైకాపా నేతకు ఇప్పిలి పరామర్శ



**సోంపేట, అక్టోబరు 21(వార్త):** సోంపేట మండలం శాసనం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత మరల జేజేరావును జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు మంగళవారం ఆసుపత్రిలో కలిసి పరామర్శించారు. జేజే రావు ఇటీవల పొలంలో పాము కాటుకు గురై సోంపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకుని కృష్ణారావు ఆయనను కలిసి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునే శక్తి భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. వైద్యులను కలిసి ప్రత్యేక శ్రద్ధతో జేజేరావును త్వరగా కోలుకునే విధంగా కృషి చేయాలని కోరారు.

## రహదారిపై భారీ కొండచిలువ



**జలుమూరు, అక్టోబరు 21(వార్త):** కూర్మనాథపురం గ్రామ రహదారిపై భారీ కొండచిలువ సోమవారం కనిపించింది. దీంతో ప్రయాణికులు గ్రామస్థులు ఒక్కసారిగా ఉలికిపాటుకు గురయ్యారు. ఈ ప్రాంతంలో ఇంతకుముందు ఇంత పెద్ద పాము సంచరించడం చూడలేదని వారు చెప్పారు. పాము రోడ్డుపై ఎటూ కదలక అలా పడి ఉండడంతో స్థానికులు కొండచిలువను చూసేందుకు తరలి వచ్చారు. కాసేపటికి కొండచిలువ మృతి చెందింది.


## ఓట్ చోర్(దొంగ)పై సంతకాల సేకరణ



**పలాస, అక్టోబరు 21(వార్త):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం పలాస నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలాసలో దివంగత నేత ఇందిరాగాంధీ చౌక్ వద్ద సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మధుసూదన్, తంగుడు వీర్రాజులు మాట్లాడుతూ ఓటు చోర్ విషయమై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించుకుందని, దీనికై కోటి సంతకాలు సేకరణ చేపడుతున్నామన్నారు. పార్లమెంట్ కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఓట్ సోర్ ఎలా జరిగిందో ప్రజలకు రెండుసార్లు వివరించారని గుర్తు చేశారు. నియోజవర్గంలో సంతకాల సేకరణ చేపట్టి అదృష్టం వర్గానికి నివేదిస్తామని మధుసూదన్ తెలిపారు.

## జగనన్న కాలనీలో రోడ్లు కరువు

**నరసన్నపేట, అక్టోబరు 21(వార్త):** గెడ్డయ్య పేట వద్ద గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేశారు. ఇక్కడ మూడు లేఅవుట్లలో 962 మందికి గృహాలను మంజూరు చేశారు. 600 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పటికీ ఆ కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు.



# సొంతవాళ్ల మధ్య దీపావళి ఆనందకరం

-రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, అక్టోబరు 21(వార్త):** భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళిలని కార్యకర్తలు, ప్రజల మధ్య దీపావళి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నిమ్మాడ తన స్వగృహంలో కుటుంబసభ్యులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఘనంగా దీపావళి జరుపుకున్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి దీపావళియని, నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయని ఆయన తెలిపారు. లబ్ధిదారులకు రూ.6,77,460 పంపిణీ: వైద్యఖర్చులతో ఆర్థిక అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. బంకుపల్లి వెంకటరమణ, సంతబొమ్మాళి, రూ.1,52,202, పిట్ట జ్యోతి, లక్కివలస, సంతబొమ్మాళి మండలం, రూ,2,0000, బి.గుణవతి, కోటబోమ్మాళి మండలం తిలారు, రూ,35,786, బి.బోడమ్మ, కోటబోమ్మాళి మండలం తిలారు, రూ,41,200, ఇప్పిలి చిన్నారావు,కోటబోమ్మాళి మండలం తిలారు,51,310, సిగురువలస సతీష్, కోటబొమ్మాళి మండలం పట్టుపురం, రూ,85,300, రామపాత్రుని జగదీష్ కుమార్ రెడ్డి, కోటబోమ్మాళి మండలం, కొత్తపేట, రూ,1,11,662 లబ్ధిదారులకు చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా షణ్ముఖ



**శ్రీకాకుళం, అక్టోబరు21(వార్త):** అఖిల భారతీయ యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గజ్జి షణ్ముఖరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఇటీవల యానాంలో జరిగిన అఖిల భారతీయ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ నియామక పత్రాన్ని అందించారు. యాదవ సామాజిక వర్గానికి రెండు దశాబ్దాల పాటు సేవలందించిన షణ్ముఖరావుకు సముచిత స్థానం దక్కింది. షణ్ముఖ రావు సీనియర్ జర్నలిస్ట్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం సిక్కోలు టుడే దిన పత్రికకు సంపాదకులుగా పని చేస్తున్నారు. జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షునిగా పని చేస్తున్నారు. యాదవ సామాజిక వర్గానికి ఎనలేని సేవలందించారు. షణ్ముఖ రావుకు పదవి రావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# 'పురమిత్ర'తో ఫోన్‌లోనే 122 పౌర సేవలు



**పలాస, అక్టోబరు 21(వార్త):** రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సేవలను, మరింత సులభతరం చేయటానికి "పురమిత్ర" యాప్ ను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని, ఇంటి వద్ద నుంచి పురసేవలు పొందవచ్చు అని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. అందులో భాగంగా ఇప్పటికే మన పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం, రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలో కంటే ఎక్కువ మంది హౌస్-హెల్డ్స్ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, సుమారు 400 సమస్యలను పరిష్కరించుకోటం జరిగిందని వెల్లడించారు. ప్రజలు తమ ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి ఈ యప్ ను డౌన్లోడ్ చేసుకొని, తమ ఇంటి నుండే ఫిర్యాదులు చేయటం ద్వారా నిర్ణీత సమయంలో తమ సమస్యలను పరిష్కారించుకోవచ్చని కమిషనర్ తెలియజేశారు. పురమిత్ర యాప్ ద్వారా 122 మున్సిపల్ సేవలను పొందవచ్చని, ఇందులో పారిశుధ్యం, వీధి దీపాలు, మంచినీటి సరఫరా, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ తదితర సర్వీసులను ఫోటోలు, వీడియోలను కూడా పంపించి, సేవలను పొందాలని కోరారు. పురజనులు చేసిన ఫిర్యాదులను రియల్ టైం సిస్టంలో ట్రాకింగ్ చేసి, నిర్ణీత సమయంలో వాటి పరిష్కార స్థితిని నేరుగా గౌరవ మున్సిపల్ శాఖామాత్యులు వారి పేషి మరియు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థతో పనిచేసే ఈ యాప్ ద్వారా పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తి పన్ను, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ టాక్సు, మొదలగు సేవలను ఇంటి నుండే సులభంగా చెల్లించవచ్చుని తెలిపారు. వార్డు సచివాలయాల ద్వారా ప్రజలలో ఈ యాప్ వినియోగంపై పెద్ద ఎత్తున ప్రచారం చేసి, అవగాహన కల్పించి, ప్రజా సహకారంతో గడపగడపకు పురమిత్రను డౌన్లోడ్ చేయించి, తద్వారా "స్వర్ణ పలాస-కాశీబుగ్గ" "స్వచ్ఛ పలాస-కాశీబుగ్గ " అందించడానికి కృషి చేస్తామని కమిషనర్ తెలియజేశారు.

# పోలాకిలో ఘనంగా రచ్చబండ



**పోలాకి, అక్టోబరు 21(వార్త):** పోలాకి జంక్షన్‌లోని అనంత లక్ష్మి కళ్యాణమండపంలో పోలాకి-డోల-ఎస్.ఎల్.పురం-పల్లిపేట క్లస్టర్ పరిధిలో "రచ్చబండ కార్యకర్తలతో కృష్ణచైతన్య" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు స్థానిక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలపరిచే వ్యూహాలు వంటి అంశాలపై చర్చించారు. డాక్టర్ కృష్ణ చైతన్య పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తదేనని, అభివృద్ధి పట్ల కట్టుబాటుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దాడ బైరాగినాయుడు, రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, రాష్ట్ర యువజన కార్యదర్శి చింతు రాఘవ, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ విభాగం అధ్యక్షులు వై.వి. రమణ, బీసీ సెల్ అధ్యక్షులు డోల సాయి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, వికలాంగుల విభాగం అధ్యక్షులు చల్ల తవిటయ్య, మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమా మహేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బెలమాన గడ్డెయ్య, %=ు×% విభాగం అధ్యక్షులు బూస రమణ, బీసీ సెల్ అధ్యక్షులు చింతు రామకృష్ణ, పంచాయతీ రాజ్ అధ్యక్షులు దంత రమణ, రైతు విభాగం అధ్యక్షులు యాడూరి శ్రీధర్, %యు% సెల్ నాయకులు గేదెల త్రినాధరావు, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కణితి సత్తిబాబు, ఎంపిటిసి తూలుగు అశోక్, సర్పంచ్ బంకా చక్రధర్, మండల ఉపాధ్యక్షులు రావాడ అప్పన్నరాజు, సీతపాన లక్ష్మీనారాయణ, చింతాడ భీమారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగి, కార్యకర్తల ఉత్సాహం, నాయకుల స్ఫూర్తిదాయక ప్రసంగాలు చర్చనీయాంశమయ్యాయి.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మృతుల కుటుంబాలకు సీదిరి పరామర్శ

**పలాస, అక్టోబరు 21(వార్త):** పలాస మండలం చినంచల పంచాయితీ రాజగోపాలపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు పైల మల్లేశ్వర రావు భార్య పైల మహాలక్ష్మి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో మంగళవారం వారి కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తర్లాకోట పంచాయతీ కైజోల గ్రామంలో బత్తిని మోహన్ రావు, తెప్పల నాయక్ అన్న, అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వారి కుటుంబానికి కూడా ప్రగాడ సానుభూతి తెలియజేసి పార్దేవ దేహానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నివాళులు అర్పించారు. మాజీ మంత్రి వెంట వైసిపి ముఖ్య నాయకులు ఉన్నారు.



# దళిత కుటుంబాలపై వివక్ష చూపిస్తే కఠిన చర్యలు

**సోంపేట/కంచిలి, అక్టోబరు 21(వార్త):** దళిత కుటుంబాలపై ఏ విధమైన వివక్ష చూపరాదని అలా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కంచిలి ఎస్సై పారినాయుడు హెచ్చరించారు. మండలంలోని జిల్లుండ గ్రామానికి చెందిన కొందరు దళిత కుటుంబాల సభ్యులు తమపై, గ్రామంలో కొందరు వివక్ష చూపుతున్నారని, తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో సమానంగా చూడటం లేదని, మంచినీళ్ల బావి వద్ద తమ కుటుంబాలకు చెందిన మహిళలను దూరంగా ఉంచుతున్నారంటూ మంగళవారం మండల అధికారులకు పిర్యాదు చేశారు. దీంతో స్థానిక ఎస్. ఐ పారినాయుడు, ఎంపిడివో వి తిరుమలరావు, తహసీల్దార్ ఎన్ రమేష్ సాయంత్రం గ్రామానికి వెళ్లి, విచారణ జరిపారు. ఈ సందర్భంగా పిర్యాదు చేసిన కుటుంబాలతోపాటు, గ్రామ పెద్దలతో మాట్లాడారు. కొద్ది రోజులుగా తమ ఏడు కుటుంబాలను గ్రామంలోని కొందరు దూరం పెడుతున్నారని దళిత కుటుంబాల సభ్యులు ఆరోపించారు. ముఖ్యంగా తమ పిల్లలను స్థానిక అంగన్వాడీ కేంద్రంలో దూరంగా ఉంచుతున్నారని, ఆలయాల లోపలకి ప్రవేశం లేకుండా చేస్తున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు గ్రామ పెద్దలతో మాట్లాడారు. అయితే తామెవరి పట్ల వివక్ష చూప డం లేదని అధికారులకు తెలిపారు. ఇటువంటి చర్యలు సరికాదని, ఇకపై అందరూ ఒకరితో ఒకరు కలిసిమెలసి మెలగాలని అధికారులు సూచించారు. ఇటువంటి చర్యలు పునరా వృతమైతే సంబంధిత వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేయడమే కాకుండా 2 లక్షల రూపాయలు జరీమానా విధిస్తామని హెచ్చరించారు. వీటితోపాటు ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుం దన్నారు. ఈ విచారణలో అదికారులతోపాటు దళిత సంఘ నాయకులు నగిరి మోహనరా వు, జగ్గారావు, అంగన్వాడీ సూపర్వైజర్ దనలక్ష్మీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## నరసన్నపేట పీఎస్‌ను పునర్నిర్మించండి

**నరసన్నపేట, అక్టోబరు 21(వార్త):** నరసన్నపేట పోలీస్ స్టేషన్ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్ను ఆదేశించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల పోలీస్ స్టేషన్లో పెచ్చులు ఊడి సీలింగ్ పడిపోయిన ఘటనపై మంత్రి స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

## శత శాతం హాజరు నమోదుకు కృషి



**జలుమూరు, అక్టోబరు 21(వార్త):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శత శాతం హాజరు నమోదు అయ్యే దిశగా కృషి చేయాలని ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ఎం .వరప్రసాదరావు తెలిపారు. మంగళవారం జలుమూరులోని పలు పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు తగు సూచనలు అందజేశారు. మధ్యాహ్నం భోజన పథకం సక్రమంగా అమలు చేయాలన్నారు.

## చాపరాయికాలనీ భూములపై నేడు దర్యాప్తు

**మందస, అక్టోబరు 21(వార్త):** గిరిజనులు, గిరిజనేతరుల మధ్య వివాదస్పదంగా మారిన భూములను అధికారులు ఈ నెల 22న దర్యాప్తు చేయనున్నారు. మందస మండలంలోని కొండలోగాం పంచాయతీలో గల చాపరాయికాలనీలో కొన్ని సర్వే నెంబర్లు గల భూములు గిరిజనులు, గిరిజనేతరులు మావి అంటే.. మావి అంటూ.. చెబుతున్నారు. అధికారులు, సర్వేయర్లు దర్యాప్తు చేసినప్పటికీ, పరిష్కారం కాలేదు. దీంతో తహసీల్దార్ మిస్క శ్రీకాంత్ ఆధ్వర్యంలో సర్వేయర్లు, వీఆర్వో దర్యాప్తు చేయనున్నారు. దర్యాప్తులో ఉభయలు పాల్గొననున్నారు. కాగా, ఈ దర్యాప్తులో సమస్య పరిష్కారం కాబడుతుందని ఇరువర్గాలు భావిస్తున్నాయి.

# సత్యసాయి విద్యావిహార్‌లో ఘనంగా దీపావళి



**పలాస, అక్టోబరు 21(వార్త):** సంస్కృతంలో దీపావళి అంటే 'దీపాల వరుస' అని అర్థం. చీకటిని పారద్రోలి, వెలుగును తీసుకువచ్చే పండుగ అని శ్రీ సత్య సాయి విద్యా విహార్ రామకృష్ణాపురం ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు అన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామక్రిష్ణపురం లో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రజలు తమ ఇళ్లను దీపాలు, దియాలు, రంగోలితో అలంకరించి, లక్ష్మీదేవిని పూజిస్తారని, ఈ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారని ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు అన్నారు. ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి మాట్లాడడుతూ రంగు రంగుల రంగేలీలు దీపాలతో అలంకరిస్తూ.. ఈరోజు నుండి మన జీవితాలలో జ్ఞన జ్యోతులు వెలగాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్దానం తాగునీరు ప్రాజెక్ట్ ఉద్యోగుల తొలగింపు అన్యాయం

**పలాస, అక్టోబరు 21(వార్త):** ఉద్దానం మంచినీరు ప్రాజెక్ట్ సంబంధించిన 120 మంది ఉద్యోగులను నీటి పథకం ప్రాజెక్టులో సుమారు 20 సంవత్సరాలానుండి పనిచేస్తున్న 120 మంది ఉద్యోగులను నిర్ధాక్షణ్యంగా తొలగించడం అన్యాయమని, తక్షణమే వారిని విధుల్లోకి తీసుకోవాలని జిల్లా సిపిఐ కార్యదర్శి చాపర వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్, తంగుడు వీర్రాజులు డిమాండ్ చేశారు. మంగళవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న వారిని పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ ప్రారంభం నుండి పనిచేస్తున్న ఉద్యోగులు ఉద్దానం ప్రాంతంలోని ప్రజలకు త్రాగు నీటిని అందించే వారని చట్ట విరుద్ధం 120 మందిని విధుల నుంచి తొలగించడంతో కుటుంబ సభ్యులు చిన్నారులతో ఆకలి బాధలతో రోడ్డున పడినప్పటికి కనీసం



ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొలగించిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## మందసలో భయపెట్టిన రక్తపింజర



**మందస, అక్టోబరు 21(వార్త):** మందసలో రక్తపింజర సర్పం భయపెట్టింది. కొంతమంది అయ్యప్పస్వాములు పూజలు చేసుకోవడానికి ఓ ఇంటిని ఎంచుకున్నారు. ఇందులో వారంతా పూజలు, ఇతర కార్యక్రమాలు చేస్తున్నారు. మంగళవారం రాత్రి ఓ రక్తపింజరి పాము స్వాములను భయపెట్టింది. ఎక్కడి నుంచో వచ్చిందో.. ఏమో కానీ.. పెరటి వైపు గల మొక్కల్లో కనిపించడంతో వారంతా భయపడ్డారు. పాము సమాచారం అందుకున్న స్థానికులు అక్కడకు చేరుకుని, రక్తపింజరి పామును తరమివేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# బాలసదనం చిన్నారులతో ఉత్సాహంగా దీపావళి




**పలాస, అక్టోబరు 21(వార్త):** కాశీబుగ్గ హై స్కూల్ దరిలోగల బాల సదనంకు గ్రీన్ ఆర్మీ సభ్యులందరూ కలిసి వెళ్లి మిఠాయిలు ,బిస్కెట్లు , పండ్లు, హరిత కాకర్స్, ఇతర వస్తువులు ఇచ్చి వారి యోగ క్షేమాలు కనుక్కొని వారితో కాసేపు సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రీన్ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ పిల్లలు ఇంటికి దూరంగా ఉంటూ వాళ్ల ముఖాల్లో ఆనందం కోసం తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ కొంతమంది అనాధలు ఉన్నారని, వారితో కలిసి మాట్లాడటం జరిగింది. దీపావళి అనేది చీకటి నుండి వెలుగు వైపు ..అజ్ఞానం నుండి జ్ఞానం వైపు ప్రయాణించేది... అందరీ బతుకులలో ఉండాలని కోరారు. కాలుష్య రహితముగా పర్యావరణ హితముగా హరిత దీపావళి జరుపుకోవాలని కోరారు. దీపావళి సామాన్లు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు ఆస్పన మధుబాబు, ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు ,బల్ల చిట్టి బాబు, గేదెల జగదీశ్వర్ రావు , సబ్ ట్రెజరీ ఆఫీసర్ పేడాడ మన్మధరావు, ఇరిగేషన్ అధికారి పి శ్రీనివాసరావు, ఆప్టమాలిక్ఆఫీసర్ తెప్పల కృష్ణారావు, కమర్షియల్ టాక్స్ అధికారి భాగ్య రావు, సిఆర్పి నీలాపు లక్ష్మీనారాయణ, నూకల హేమసుందర్, రైల్వే ఉద్యోగి దివాకర్ , హౌసింగ్ సెక్షన్ మల్లేశ్వరరావు, ఈశ్వరరావు సిబ్బంది కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా భవనాలు

**నరసన్నపేట, అక్టోబరు 21(వార్త):** ప్రజల వద్దకే పరిపాలన తేవాలని ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం కార్యచరణలోకి తెచ్చింది. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో ప్రజలకు అనేక కార్యక్రమాలను అందించాలని నరసన్నపేట నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సుమారు 20-25 వరకు ఆర్బీకె, సచివాలయం, విలేజ్ హెల్త్ క్లీనింగ్ భవనాల్ని 2019లో మంజూరు చేశారు.



నేటికీ పూర్తి కాని భవనాలను వినియోగంలోకి తెచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546